మీ కోసం..

కూకట్‌పల్లి సర్కిల్ పారిశుధ్య విభాగం సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో పారిశుధ్య సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు, సిబ్బందికి తెలియజేవచ్చు. సర్కిల్ పరిధిలో ఎస్ఎఫ్ఏలు (శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్), ఎస్ఆర్‌పీ (శానిటరీ రిసోర్స్ పర్సన్), శానిటరీ జవాన్‌లు స్పందించకుంటే శానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈఈ వేజెండ్ల శ్రీనివాసరావు- 7032318555ను సంప్రదించొచ్చు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ (119)

- ఎన్. బుజ్జి, జవాన్ - 9705820221
- ఎం. చైతన్య ప్రకాష్ - 8341412417
- జి. నవీన్ కుమార్, ఎస్ఎఫ్ఏ - 9618074129
- వి. శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎఫ్ఏ - 7330806371
- ఎస్.పి. సంపత్, ఎస్ఎఫ్ఏ - 9059115554
- పి. శ్రీను, ఎస్ఎఫ్ఏ - 9704067434
- టి. రాజు, ఎస్ఎఫ్ఏ - 9989678732
- ఎస్. మల్లేష్, ఎస్ఎఫ్ఏ - 9573208413
- జి. రాము, ఎస్ఎఫ్ఏ - 9949421184

బాలానగర్ డివిజన్ (120)

- డి. నర్సింగ్ రావు, జవాన్ - 9000994021
- జె. భోలా శంకర్, ఎస్ఎఫ్ఏ - 9347173269
- వి. పాండు, ఎస్ఎఫ్ఏ - 8121220716
- వీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఎఫ్ఏ - 9949761255
- కె. నాగరాజు, ఎస్ఎఫ్ఏ - 9912889686
- మహేష్ కుమార్, ఎస్ఎఫ్ఏ - 9000446552

కూకట్‌పల్లి డివిజన్ (121)

- మహేందర్, జవాన్ -9290050897
- ఎస్. వినయ్ కాంత్ రెడ్డి, ఎస్ఆర్‌పీ - 7794036228
- ఎం. విజయ కుమార్, ఎస్ఎఫ్ఏ - 9848157123
- కొండల్ రావు, ఎస్ఎఫ్ఏ - 8885600066
- ఎ. దానియేల్, ఎస్ఎఫ్ఏ - 9985707246
- ఖాజా ఖరీంబాబా, ఎస్ఎఫ్ఏ - 9908823333
- జి.స్వామి, ఎస్ఎఫ్ఏ - 9701519748
- ఆర్. సత్తయ్య, ఎస్ఎఫ్ఏ - 9348637999
- బి. రాములు, ఎస్ఎఫ్ఏ - 9618238697
- కె. రవీందర్ నాయక్, ఎస్ఎఫ్ఏ - 9441565300
- ఎ. రవి, ఎస్ఎఫ్ఏ - 9348666199

వివేకానందనగర్ డివిజన్ (122)

- కె. కుమార్, జవాన్ - 8978247594
- డి. సుదర్శన్, ఎస్ఎఫ్ఏ - 8008215886
- తులసీదాస్, ఎస్ఎఫ్ఏ - 9959479089
- వై. శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ - 9393633499
- ఎస్. రమేష్ నాయక్, ఎస్ఎఫ్ఏ - 9347171465

హైదర్‌నగర్ డివిజన్ (123)

- ఎస్. సత్యనారాయణ, ఎస్ఆర్‌పీ - 9652225414
- కె. వెంకట్‌రావు, ఎస్ఎఫ్ఏ - 9704831339
- కె. రవీందర్, ఎస్ఎఫ్ఏ -9010128572
- వి. వెంకట రమణ, ఎస్ఎఫ్ఏ - 8919750110
- కె. భరత్ రాకేష్, ఎస్ఎఫ్ఏ - 7995002799
- కె. శ్రీకాంత్, ఎస్ఎఫ్ఏ - 8099949959
- సంజీవ్‌రావు, ఎస్ఎఫ్ఏ - 9110755630
- ఎస్. గోపాల్, ఎస్ఎఫ్ఏ - 9618524606
- సురేష్, ఎస్ఎఫ్ఏ - 7799854437

ఆల్విన్‌కాలనీ డివిజన్ (124)

- యెల్లయ్య, జవాన్ - 9848213521
- జె.ఎ. నాగేశ్వర్ నాయక్, ఎస్ఆర్‌పీ - 7386627444
- మల్లేష్, ఎస్ఎఫ్ఏ - 8977858373
- కె. వెంకట్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏ - 8008754018
- ఎస్. జితేందర్, ఎస్ఎఫ్ఏ - 7207510690

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాలు, ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్ - 9154299633
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి - 9701365524
- ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ - 7331189482
- బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ - 7331170683
- కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ - 7995007398
- వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ - 9948152336
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్ - 9909732030
- హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ - 7995009083
- ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ - 7337557252

మూసాపేట్ సర్కిల్..

- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వనమల శ్రీనివాస్ - 9849906745
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్ - 8897507965
- కేపీహెచ్‌బీ, సాయిప్రసాద్, ఏఈఈ - 7995007405
- బాలాజీనగర్, శ్రీనివాస్, ఏఈ - 7993360292
- అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ - 7337367270
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి - 9701362691
- మూసాపేట్, బీజం వర్షిణి, ఏఈఈ - 9381121636
- ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ - 9703896873

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

అల్లాపూర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రీ నగర్ ఆంధ్ర బ్యాంక్ వీధిలోని ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు భద్రతా కంచె ఏర్పాటు చేయకపోవడంతో అది అపాయకరంగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గత శనివారం అక్కడ సంచరిస్తున్న స్థానికులకు త్రుటిలో ప్రమాదం తప్పిందని, మున్ముందు ఎలాంటి ఉపద్రవం సంభవించకుండా దాన్ని వేరేచోటికి తరలించాలని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



గాయత్రీ నగర్‌లో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

నామ్‌కే వాస్తే 'బస్‌పాస్' కౌంటర్

- రోజూ డబుల్ డిజిట్ కూడా దాటకపాయే!
- జేఎన్‌టీయూ బస్‌పాస్ కౌంటర్‌కు ఆదరణ కరువు



జేఎన్‌టీయూ బస్‌పాస్ కౌంటర్ ఇదే

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): బస్‌పాస్‌ల కోసం ఆయా కేంద్రాల వద్ద విద్యార్థులతో మొదలుకొని ఉద్యోగుల వరకు బారులు తీరుతుంటారు. కొత్త పాస్‌లు, రెన్యువల్ కోసం రోజుకు ఒక్కో కేంద్రంలో 100 మందికి తక్కువ కాకుండా వస్తుంటారని ఆయా కేంద్రాల్లోని సిబ్బంది చెబుతున్నారు. కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్డు (కళామందిర్) బస్టాపులో అయితే మిగతా కేంద్రాలతో పోలిస్తే ఇక్కడ రెట్టింపు ఉంటుంది. దీనిపై భారం తగ్గించడంతో పాటు నిజాంపేట్, ప్రగతీనగర్, హైటెక్‌సిటీ మార్గాల్లో రాకపోకలు సాగించే వారిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా జూన్‌లో జేఎన్‌టీయూ బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేశారు.

ప్రచారం లేక ఆదరణ కరవు?

జేఎన్‌టీయూ చౌరస్తా నుంచి హైటెక్‌సిటీ వెళ్లే మార్గంలోని ధర్మారెడ్డికాలనీ ఫేజ్-2 శ్రీ సీతారామచంద్ర ఆలయం ఆనుకొని ఒక డబ్బాలో బస్‌పాస్ కౌంటర్‌ను ఈ ఏడాది జూన్‌లో కొత్తగా ఏర్పాటు చేశారు. దీనిపై ప్రయాణికులకు అవగాహన లేకపోవడంతో ఏడు నెలలు గడుస్తున్నా రోజుకు డబుల్ డిజిట్ కూడా అంటే 10 మంది కూడా వినియోగించుకోవడం లేదు. ఇక్కడ కూడా కొత్తగా బస్ పాస్‌లతో పాటు రెన్యువల్ కూడా ఉంటుంది. కానీ ఒక్కోరోజు అయితే ఉదయం ఒకటి, సాయంత్రం ఒకటి చొప్పున ట్రాన్సక్షన్స్ జరగడమే గగనమవుతోంది. అందరికీ తెలిసేలా హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతీనగర్, నిజాంపేట్ రోడ్డు, జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ, హైటెక్‌సిటీ బస్టాపుల్లో బ్యానర్లు ఏర్పాటు చేస్తే ఆయా మార్గాల్లో ప్రయాణించే వారికి కొత్తగా ఏర్పాటు చేసిన బస్‌పాస్ కౌంటర్ గురించి తెలుస్తుంది. కానీ ఇవేమీ చేయకుండా ప్రారంభించి వదిలేయడంతో ఉదయం 6గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు విడతల్లో సిబ్బంది అయితే విధుల్లో ఉంటున్నారు. కానీ ఆ బస్‌పాస్ కౌంటర్ వల్ల పెద్దగా ప్రయోజనం లేదు.

ఇంటర్నెట్ సౌకర్యం ఏది?

జేఎన్‌టీయూ బస్‌పాస్ కౌంటర్ అరకొర వసతుల మధ్య సతమతమవుతోంది. కానీ ఇద్దరు కూర్చునే పరిస్థితి లేదు. ఇక బస్‌పాస్ కౌంటర్‌కు ఇంటర్నెట్ సౌకర్యం కూడా లేదు. ఆర్టీసీ అధికారులు కౌంటర్‌ను విశాలంగా పెంచడంతో పాటు ఇక్కడ కుర్చీలు, ఫ్యాన్లు, లైట్లు సమకూర్చాల్సిన అవసరం ఉంది. ప్రయాణికులకు తెలిసేలా అవగాహన కల్పిస్తే ఇక్కడి బస్‌పాస్ కౌంటర్‌కు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

అందరికీ వైద్యం అందించాలనేదే ప్రభుత్వం లక్ష్యం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల్లో హెల్త్ కేర్ కోర్సులు అభ్యసించిన వారి సేవలు వినియోగించుకునే విధానంపై వినతిపత్రం అందజేశారు. ఆరోగ్య సేవలపై ఆసక్తి ఉండి, అనుభవం ఉన్న వారినే నియమిస్తే సత్ఫలితాలు వస్తాయని మంత్రికి విన్నవించారు. అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలనేదే ప్రభుత్వం లక్ష్యమని సభ్యులతో అన్నారు. క్లినికల్, నాన్ క్లినికల్ డ్యూటీల గురించి ఇప్పటికే ఓ కమిటీ వేశామని, త్వరలోనే వైద్యులు, రోగుల మధ్య సేవలను అడ్మినిస్ట్రేషన్ విభాగం ద్వారా సరళీకృతం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ సభ్యులు టీఎక్స్ హాస్పిటల్ సీవోవో శ్రీకాంత్, కోశాధికారి ప్రేమ్, ఉమెన్స్ సెక్రటరీ హరీష, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, హెచ్‌సీయూ హెల్త్‌కేర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ ఆచార్య, ఎస్ఎంహెచ్ డైరెక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

అయ్యప్పస్వామి మండల పూజ



అయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ శివాలయంలో మలయాళీయుల ఆధ్వర్యంలో అయ్యప్పసావమి మండల పూజా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

- ఫతేనగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెర కులస్థులకు తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సతీష్‌గౌడ్, వడ్డెరసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మూసాపేట్‌లో..



మూసాపేట్ జనతానగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, సప్పిడి శ్రీనివాస్, సుశీల్ కుమార్, ఐలయ్య, కేబుల్ శ్రీనివాస్, జిల్లా బాబురావు, పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి)

దుప్పట్లు పంపిణీ

హైదర్‌నగర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): విశ్రాంతి భవనాల, ఫుట్‌పాత్‌లపై దుప్పట్లు లేకుండా నిద్రిస్తున్న వారికి హెచ్ఎంటీ శాతవాహన నగర్ వాకింగ్ గ్రూప్, బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు బొమ్మారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు హాజరై నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏసీపీ హనుమంతరావు, వాకింగ్ గ్రూప్ సభ్యులు

కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

హైదర్‌నగర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా టీఎంకే చౌదరి, సలహాదారులు రాధాకృష్ణ, అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా భుజంగరావు, కోశాధికారిగా ఉమాశంకర్‌రెడ్డి నియమితులయ్యారు.

అక్షరాస్యత కోసం రాజా బహదూర్ తపన

- ఘనంగా రెడ్డి హాస్టల్ మొదటి అలూమ్ని
- విద్యా సంస్థలకు ప్రాణం పోసిన వెంకట రామారెడ్డి : మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అఫ్జల్‌గంజ్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ అంతటా అక్షరాస్యతను వ్యాప్తి చేయాలనే సంకల్పంతో అనేక విద్యా సంస్థలకు ప్రాణం పోశారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. హైదరాబాద్ అబిడ్స్ రెడ్డి హాస్టల్ ఆవరణలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి హాస్టల్ మొదటి అలూమ్ని మీట్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెంకట రామారెడ్డి 22 విద్యా సంస్థలను స్థాపించి, తన చివరి రోజుల వరకు వాటికి అధ్యక్షుడిగా పనిచేశారని మంత్రి వెల్లడించారు. దూరదృష్టి, అంకితభావం కలిగిన సంఘ సంస్కర్త, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి అని, వారు మహిళల అభ్యున్నతి కోసం అనేక చర్యలు తీసుకున్నారన్నారు. ప్రముఖులను తయారు చేసిన ఘనత రెడ్డి హాస్టల్‌కు ఉందన్నారు. రెడ్డి హాస్టల్‌లో ఉన్న ఎందరో విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా, వ్యాపారులుగా, రాజకీయ నాయకులుగా ఉన్నారని పేర్కొన్నారు.

ఇదంతా కేవలం ఒక్క వ్యక్తివల్లే సాధ్యమయ్యిందని ఆయనే మన రాజా బహద్దూర్ వెంకటరామా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలోని రాయన్నిపేట అనే చిన్న గ్రామంలో జన్మిం చి.. కష్టపడి కోత్వాల్ స్థాయికి ఎదిగారన్నారు. రెడ్డి అంటే మానవత్వం, సమాజ సేవ, కష్టానికి ప్రతిరూపమని ఒక ఊరు బాగుందంటే.. అక్కడ భూమిని నమ్ముకున్న రెడ్డి ఉంటాడని మంత్రి తెలిపారు.

ఓఆర్‌ఆర్ టోల్‌లీజ్‌పై విచారణ జరిపించాలి

- కోట్ల రూపాయల గోల్‌మాల్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్ హస్తం
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్



మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

బర్కత్‌పుర, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన ఓఆర్ఆర్ టోల్‌లీజ్‌పై అక్రమాలపై పూర్తి విచారణ జరిపించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ లీజులో కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగాయని దీనిలో బీఆర్ఎస్ నేత కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్ల రూపాయలకు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థకు ఓఆర్ఆర్ టోల్ రోడ్డును 30 ఏళ్లకు లీజ్‌కు ఇచ్చారని ఆరోపించారు. ఈ లీజ్‌కు ఇచ్చినందుకు ఆ సంస్థ బీఆర్ఎస్ పార్టీకి 25 కోట్ల ఎలక్టోరల్ బాండ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చిందని, ఇది కాకుండా మాజీమంత్రి కేటీఆర్‌కు కొంత డబ్బు ముట్టిందని ఆరోపించారు. ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఔటర్ రింగ్ రోడ్డు బాధ్యతలు మాత్రమే అప్పగించి సర్వీస్‌రోడ్లు గ్రీనరీ బాధ్యతలు హెచ్ఎండీఏ నిర్వహించిందని, దీని వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. టోల్ లీజ్‌పై అప్పటి క్యాబినెట్ తీర్మానం లేదని, ఆర్థిక శాఖ ఆప్రూవల్ లేదని కేటీఆర్‌తోపాటు అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును కూడా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వరంగల్, రంగారెడ్డి, కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్స్‌లో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 2023 జూలై 16న వరంగల్ కైటెక్స్‌లో రూ.15 కోట్ల ఎలక్టోరల్ బాండ్, 2023 సెప్టెంబర్ 14న రంగారెడ్డి కైటెక్స్ రెండవ యూనిట్ సమయంలో రూ.10 కోట్ల బాండ్ కొనుగోలు జరిగిందని, దీంతో బీఆర్ఎస్ పార్టీ లాభపడిందని విమర్శించారు. సొమ్ము ప్రజలది సోకు బీఆర్ఎస్ పార్టీదనే చందంగా మారిందని ధ్వజమెత్తారు.

వీటిపై ఏసీబీ, ఈడీతో విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ అక్రమాలపై వెంటనే స్పందించి పూర్తి విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షుడు జి.సాయిబాబా, జేఏసీ నాయకులు వెంకటన్నగౌడ్, మహేందర్‌నాయుడు, దేవరశివ, గౌతమ్, శంకర్‌గౌడ్, పూల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.28, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.16, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.28, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.39, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.27, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.25, కీర రూ.13, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.13, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100 పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ కేపీహెచ్‌బీ, వసంతనగర్ సెక్షన్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈలు భీమాలింగప్ప, వాణి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆంజనేయనగర్, జనతానగర్ మహిళా మండలి, సీతారామ టెంపుల్, అయ్యప్ప స్వామి టెంపుల్, జీహెచ్‌ఎంసీ ఆఫీస్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1, ఫేజ్-2, ఆరోఫేజ్, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోకుల్‌ప్లాట్స్ పరిధి సాయిహిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): కార్పొరేటర్ శిరీషబాబురావుతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని దోబీ ఘాట్‌ను సందర్శించనున్నారు. ఉదయం 8.30 గంటలకు జరిగే కార్యక్రమంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో దోబీఘాట్‌ను పరిశీలించనున్నారు.

కమ్మ సేవా సంఘాల సమాఖ్య సమావేశం



అమీర్‌పేట కమ్మ సంఘం భవనంలో సమావేశమైన సంఘం ప్రతినిధులు

అమీర్‌పేట, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట కమ్మ సంఘం ఆవరణలో ఆదివారం కమ్మ సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం చలసాని వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘంపై వేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన సందర్భంగా రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యుల రివ్యూ కమిటీని ఐదుగురితో ఏర్పాటు చేశారు. ఇందులో పొట్లూరి పాండురంగారావు, డాక్టర్ పూనుకొల్లు నాగభూషణం, చాపరాల శ్రీనివాస దాసు, తాళ్లూరి జీవన్‌కుమార్, పల్లెంపాటి శివన్నారాయణ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ తెలంగాణలో ఉన్న 53 కమ్మ సంఘాల వారితో మాట్లాడి రాష్ట్ర కమిటీకి నివేదిక అందజేయాలని తీర్మానించారు. ఈసమావేశంలో కమ్మ సేవా సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు సీవీ రావు, అధ్యక్షులు ఆరికెపూడి గాంధీ, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర్ రావు, పునుకొల్లు నాగభూషణం, తాళ్లూరి చంద్రమౌళి పాల్గొన్నారు.

బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌నకు రాకపోకలపై ఆంక్షలు

భెల్‌కాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌నకు రాకపోకలపై సోమ వారం నుంచి 3 రోజుల పాటు ఆకాంక్షలు విధిస్తున్నట్టు ఎస్టేట్ ఏజీఎం సురన్ ప్రసాద్ తెలిపారు. ఈనెల 30 నుంచి 1వ తేదీ వర కు ప్రతీ రోజూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు కాలనీలోకి ప్రవేశించే అన్ని గేట్లను మూసివేస్తున్నట్టు తెలిపారు. కేవలం చెక్‌పోస్ట్ గేటు మాత్రమే తెరిచి ఉంటుందన్నారు. హెచ్ఐజీ కాలనీ, ఎంఐజీకాలనీ, ఎల్ఐజీ కాలనీ, శ్రీనివాస్ సినిమాహాల్ వద్ద ఉన్న ప్రధాన గేట్ల నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేసించే ప్రధాన రహదారులు 3 రోజుల పాటు రాత్రివేళ్ళల్లో మూసి వేస్తారని తెలిపారు. కాలనీలో శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కాలనీలో శబ్దాలు చేస్తూ, గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

'2025 నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు'

రాయదుర్గం, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం ఈవెంట్స్ నిర్వహించే వారు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని, ఎవరైన అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న హెచ్చరించారు. అన్ని అనుమతులు తీసుకున్న వారు మాత్రమే ఈవెంట్స్‌ను నిర్వహించాలన్నారు. అనుమతించిన సమయం వరకే కార్యక్రమాలు నిర్వహించాలని, మ్యూజికల్ ఈవెంట్ శబ్దం బయటకు వినపడకూడదన్నారు. పొరుగువారి నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గచ్చిబౌలి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నల్లగండ్లలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ పలువురికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. వివిధ కారణాలతో ఆస్పత్రిలో చేరి చికిత్సపొంది బిల్లుల పరిహార్థం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మదీనగూడకు చెందిన జోసఫ్, కీర్తనకు రూ.1.20లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్

మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

గచ్చిబౌలి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నేతాజీనగర్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గులను జడ్జీలు వరలక్ష్మి, అనూష పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మహిళ కుమారి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లగండ్లలో ఆదివారం యలమంచి ఉదయ్‌కిరణ్ చారిటబుల్ ట్రస్టు 2025 క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచందర్, సత్యారెడ్డి, ట్రస్టు సభ్యులు వినోద్, కామినేని శ్రీనివాస్, శివ, సింహచలం, శ్రీకాంత్ చౌదరి, పుష్పారెడ్డి, చిరంజీవి, వెంకట్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. - గచ్చిబౌలి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి)

భెల్‌కాలనీలో క్యాలెండర్ ఆవిష్కరణ



బెల్‌కాలనీలోని కనకదుర్గా దేవి ఆలయం 2025 క్యాలెండర్‌ను ఆదివారం కమిటీ సభ్యులతో కలిసి భెల్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సత్యబాబు, మహిపాల్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు. - భెల్‌కాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి)



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి

అక్షరాస్యత కోసం రాజా బహదూర్ తపన

- ఘనంగా రెడ్డి హాస్టల్ మొదటి అలూమ్ని
- విద్యా సంస్థలకు ప్రాణం పోసిన వెంకట రామారెడ్డి : మంత్రి

అఫ్జల్‌గంజ్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ అంతటా అక్షరాస్యతను వ్యాప్తి చేయాలనే సంకల్పంతో అనేక విద్యా సంస్థలకు ప్రాణం పోశారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. హైదరాబాద్ అబిడ్స్ రెడ్డి హాస్టల్ ఆవరణలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి హాస్టల్ మొదటి అలూమ్ని మీట్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెంకట రామారెడ్డి 22 విద్యా సంస్థలను స్థాపించి, తన చివరి రోజుల వరకు వాటికి అధ్యక్షుడిగా పనిచేశారని మంత్రి వెల్లడించారు. దూరదృష్టి, అంకితభావం కలిగిన సంఘ సంస్కర్త, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి అని, వారు మహిళల అభ్యున్నతి కోసం అనేక చర్యలు తీసుకున్నారన్నారు. ప్రముఖులను తయారు చేసిన ఘనత రెడ్డి హాస్టల్‌కు ఉందన్నారు. రెడ్డి హాస్టల్‌లో ఉన్న ఎందరో విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా, వ్యాపారులుగా, రాజకీయ నాయకులుగా ఉన్నారని పేర్కొన్నారు. ఇదంతా కేవలం ఒక్క వ్యక్తివల్లే సాధ్యమయ్యిందని ఆయనే మన రాజా బహద్దూర్ వెంకటరామా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలోని రాయన్నిపేట అనే చిన్న గ్రామంలో జన్మిం చి.. కష్టపడి కోత్వాల్ స్థాయికి ఎదిగారన్నారు. రెడ్డి అంటే మానవత్వం, సమాజ సేవ, కష్టానికి ప్రతిరూపమని ఒక ఊరు బాగుందంటే.. అక్కడ భూమిని నమ్ముకున్న రెడ్డి ఉంటాడని మంత్రి తెలిపారు.

దోమలు బాబోయ్.. దోమలు

- చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, మురుగు
- భరించలేని దుర్వాసన
- ఇళ్లలో ఉండలేక పోతున్నామంటున్న స్థానికులు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు



గుర్రపుడెక్క, వ్యర్థాలతో పేరుకుపోయిన చాకలివాని కుంట

గచ్చిబౌలి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో దోమల బెడద భరించ లేకపోతున్నామని పలుకాలనీ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గోపిచెరువు, చాకలివాని కుంటలో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారింది. దీంతో జోయిన్స్ కాలనీ, దూబేకాలనీ, పాపిరెడ్డికాలనీ, వెంకట్‌రెడ్డి కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

గుర్రపుడెక్క తొలగింపులో అధికారుల నిర్లక్ష్యానికి దోమలకు నిలయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. జీహెచ్‌ఎంసీలో ఈ సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గతంలో అనేక సామార్లు గుర్రపుడెక్క తొలగింపు ప్రారంభించి మధ్యలో వదిలేయడంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చిందంటున్నారు. దోమల బెడదతో పాటు పైకాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు నేరుగా చెరువులోకి వదలడంతో సమస్య ఎక్కువవుతోంది. ఓ వైపు దోమల బెడద... మరోవైపు దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు చెరువుల్లో గుర్రపుడెక్క అలుముకొని ఉండడంతో చెరువుల్లో నీరు ఉన్నట్టు కూడా అనిపించదు. ఎప్పటికప్పుడు గుర్రపుడెక్క పనులు ప్రారంభించడం, మళ్లీ మధ్యలో వదిలేయడంతో సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో వ్యాధుల బారిన పడుతున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పరిసర ప్రాంతాల కాలనీలు, బస్తీల వాసులు కోరుతున్నారు.

వెస్ట్‌జోన్‌ను పట్టించుకోని ఎంటమాలజీ

ఇంటింటికి వెళ్లి దోమల నివారణ చర్యలు, కాలనీల్లో ఫాగింగ్ చేయాల్సిన ఎంటమాలజీ శాఖ సిబ్బంది కనిపించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అసలు ఆ శాఖ ఉందా అని ప్రశ్నిస్తున్నారు. దోమల నివారణపై డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్‌కు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదంటున్నారు. ఇక్కడ పనిచేసిన ఏఈ, కింది స్థాయి సూపర్‌వైజర్లు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసిన వారు రాజీనామా చేయడంతో సమస్య జఠిలంగా మారింది.

అధికారుల్లో స్పందన లేదు..



దోమల నివారణ కోసం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల్లో స్పందన లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీహెచ్ఎంసీ అధికారులు పనిచేయడం లేదనిపిస్తోంది. ఎప్పుడు వెళ్లినా అధికారులు అందుబాటులో ఉండరు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలి.

- ప్రేమ్‌సింగ్, స్థానికుడు

చెరువులో కలుస్తున్న మురుగు



కాలనీల మురుగు నేరుగా చెరువులో కలుస్తోంది. దీనిపై అధికారులకు సరైన అవగాహన లేదు. ఎస్‌టీపీ ప్లాంట్స్ ఏర్పాటు చేసి మురుగునీటిని శుద్ధి చేయాలి. అలాగే గుర్రపుడెక్క తొలగించాలి. దోమలు, దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేక పోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- శివరామకృష్ణ, రిటైర్డ్ ఇంజనీర్ హెచ్‌సీయూ

మురుగు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు

గోపిచెరువు, చాకలివాని కుంటలో పేరుకుపోయిన చెత్తను, గుర్రపుడెక్క తొలగించే ప్రక్రియ మా దృష్టిలో ఉంది. గతంలో ఈ చెరువులను శుద్ధి చేశాం. మళ్లీ గుర్రపుడెక్కతో నిండిపోయింది. మురుగు నీరు చెరువుల్లో కలవడం వల్లే గుర్రపుడెక్క పేరుకుపోతోంది. మురుగు చెరువులో కలవడకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో మురుగునీటి కోసం ప్రత్యేక నాలాలు ఏర్పాటు చేస్తాం.

- భూపతిరావు, ఇన్‌చార్జి ఏఎంహెచ్‌వో

సుబ్రహ్మణేశ్వరస్వామికి వెండిశూలం, ధ్వజం బహూకరణ

చందానగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలోని సుబ్రహ్మణ్వేశ్వరస్వామి వెండిశూలం, ధ్వజం ఆదివారం సమర్పించారు. కాలనీకి చెందిన వెంకటేశ్వరశర్మ, సుకన్య దంపతులు ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్ శర్మకు అందజేశారు.

చంద్రమౌళేశ్వరస్వామికి అభిషేకం..

చందానగర్ పీజేఆర్ఎన్‌క్లేవ్ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలోని చంద్రమౌళేశ్వరస్వామికి మాస శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం విశేష పూజలు చేశారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



సుబ్రమణ్యస్వామికి వెండిశూలం, ధ్వజం అందజేస్తున్న భక్తులు వెంకటేశ్వరశర్మ, సుకన్య దంపతులు

వైభవంగా లక్ష కుంకుమార్చన



లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

హైదర్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని కనకదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ, కామాక్షి బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మార్గశిరబళ చతుర్థి తిథిని పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన ఆదివారం వైభవంగా నిర్వహించారు. నిజాంపేట, సమతానగర్, శ్రీనివాసనగర్‌తో పాటు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది కుంకుమార్చనలో పాల్గొన్నారు. దుర్గామాత అష్టోత్తర, సహస్రనామావళి భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో భువనేశ్వరి, కల్యాణి, వెంకటరమణి, బాలపరమేశ్వరి, అమృతకుమారి, జయశ్రీ, ఛాయాదేవి, దుర్గాభవాని, పార్వతి, అనిత, గౌరి, మణి, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఐజీకాలనీ రామాలయం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన రామాలయం కార్యవర్గం

భెల్‌కాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయం ఆలయానికి కమిటీ సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం ఆలయ మండపంలో సర్వసభ్య సమావేశం, కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా కె.భీమ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి.బాలసుబ్రహ్మణ్యం, సీహెచ్.సత్యనారాయణ, కార్యదర్శిగా ఎస్.శ్రీనివాస్, కోశాధికారిగా వి.ఠాగూర్ రవీంద్ర, సంయుక్త కోశాధికారిగా డి.శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాస్, కె.వెంకటరావు, ధనుంజయ్‌బాబు ఎన్నికైయ్యారు. వీరితో పాటు 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైయ్యారు. భక్తులు, కాలనీ వాసుల సహకారంతో రామాలయం అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి తెలిపారు.

డ్రైనేజీ, వాటర్ లీకేజీ సమస్యను పరిష్కరిస్తాం

హైదర్‌నగర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో డ్రైనేజీ, మంజీర వాటర్ పొంగి రోడ్లమీద పారుతోందని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో మొరపెట్టుకున్నారు. స్పందించిన ఆయన ఆదివారం కాలనీలో పర్యటించి పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇళ్లలో మంజీరా వాటర్ పైపులైన్ ఆన్ ఆఫ్ లివర్ అమర్చి తాగునీరు వృథా కాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ భాస్కర్, షౌకత్‌అలీమున్నా, అగ్రవాసు, రవీందర్, ప్రభాకర్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ లీకేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

మియాపూర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఏఐఎఫ్‌డీఎస్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 6, 7వ తేదీల్లో తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ పోటీల పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఏఐఎఫ్‌డీఎస్ గ్రేటర్ కమిటీ శ్రీకాంత్, అరుణ్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): కేపీఎస్ఆర్ ఎన్‌క్లేవ్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 నుంచి 2 గంటల వరకు కేపీఎస్ఆర్ ఎన్‌క్లేవ్, సీజేఆర్ రోడ్డునెంబర్ 2,4,6,8లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు.

నేడు ప్రజావాణి

చందానగర్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి చక్కటి వేదికని చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం సర్కిల్ కార్యాలయంలో కొనసాగుతుందని తెలిపారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ హిల్స్‌కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో స్టార్ హస్పిటల్, శ్రీసాయిమాస్టర్ సత్సంగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ చైర్మన్, భారత రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి, స్టార్‌హస్పటల్ వైద్యులు గూడపాటి రమేష్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయండి



ఎమ్మెల్యే గాంధీతో నల్లగండ్ల కాలనీ వాసులు

హైదర్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేయాలని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. సీసీరోడ్లు, మంచినీటి వ్యవస్థ, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు మంత్రిప్రగడ సత్యనారాయణ, నవీన్, వర్మ, ప్రశాకర్ రెడ్డి, చంద్ర, కృష్ణ, విజయ్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ఇన్‌స్పెక్టర్ వెంకన్న

రాయదుర్గం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం ఈవెంట్స్ నిర్వహించే వారు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని, ఎవరైన అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న హెచ్చరించారు. అన్ని అనుమతులు తీసుకున్న వారు మాత్రమే ఈవెంట్స్‌ను నిర్వహించాలన్నారు. అనుమతించిన సమయం వరకే కార్యక్రమాలు నిర్వహించాలని, మ్యూజికల్ ఈవెంట్ శబ్దం బయటకు వినపడకూడదన్నారు. పొరుగువారి నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అసభ్యకరమైన అశ్లీల నృత్యాలను అనుమతించకూడదని, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అనుమతించిన సమయానికి మించి మద్యం సప్లయ్ చేయరాదని, మైనర్లకు మద్యం,డ్రగ్స్ వంటివి సరఫరా చేయకూడదని సూచించారు. ఈ వెంట్ పాల్గొనే వారి వాహనాలకు తప్పని సరిగా పార్కింగ్ ఏర్పాటుతో పాటు లోపల, బయట సీసీకెమెరాలు ఏర్పాటు, అగ్నిప్రమాదాలు నివారణ చర్యలు, ఈవెంట్‌లో బాణసంచావంటివి కాల్చవద్దని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌నకు రాకపోకలపై ఆంక్షలు

భెల్‌కాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌నకు రాకపోకలపై యాజమాన్యం ఆంక్షలు విధించింది. సోమవారం నుంచి 3 రోజుల పాటు ఆకాంక్షలు విధిస్తున్నట్టు ఎస్టేట్ ఏజీఎం సురన్ ప్రసాద్ తెలిపారు. ఈనెల 30 నుంచి 1వ తేదీ వరకు ప్రతీ రోజూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు కాలనీలోకి ప్రవేశించే అన్ని గేట్లను మూసివేస్తున్నట్టు తెలిపారు. కేవలం చెక్ పోస్ట్ గేటు మాత్రమే తెరిచి ఉంటుందన్నారు. హెచ్ఐజీ కాలనీ, ఎంఐజీకాలనీ, ఎల్ఐజీ కాలనీ, శ్రీనివాస్ సినిమా హాల్ వద్ద ఉన్న ప్రధాన గేట్ల నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేశించే ప్రధాన రహదారులు 3 రోజుల పాటు రాత్రివేళ్లల్లో మూసి వేస్తారని తెలిపారు. కాలనీలో శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కాలనీలో శబ్దాలు చేస్తూ, గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కమ్మ సేవా సంఘాల సమాఖ్య సమావేశం



అమీర్‌పేట కమ్మ సంఘం భవనంలో సమావేశమైన సంఘం ప్రతినిధులు

అమీర్‌పేట, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట కమ్మ సంఘం ఆవరణలో ఆదివారం కమ్మ సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం చలసాని వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘంపై వేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన సందర్భంగా రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యుల రివ్యూ కమిటీని ఐదుగురితో ఏర్పాటు చేశారు. ఇందులో పొట్లూరి పాండురంగారావు, డాక్టర్ పూనుకొల్లు నాగభూషణం, చాపరాల శ్రీనివాస దాసు, తాళ్లూరి జీవన్‌కుమార్, పల్లెంపాటి శివన్నారాయణ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ తెలంగాణలో ఉన్న 53 కమ్మ సంఘాల వారితో మాట్లాడి రాష్ట్ర కమిటీకి నివేదిక అందజేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో కమ్మ సేవా సంఘాల సమాఖ్య, గౌరవ అధ్యక్షులు సీవీ రావు, అధ్యక్షులు ఆరికెపూడి గాంధీ, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర్ రావు, పునుకొల్లు నాగభూషణం, తాళ్లూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళా సందర్భంగా మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చెన్నై నుంచి వచ్చేసిన మృణాళిని త్యాగరాజన్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో గణేశా స్తుతి, వర్ణం, పదం, తిల్లాన అంశాలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ అస్సాం అసోసియేషన్ బిహు డాన్స్ బిహు సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

-(హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)




గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీ సమీపంలో వృథాగా పోతున్న తాగునీరు

లీకేజీలకు మరమ్మతులు చేయాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం ప్రధాన రహదారి హెచ్ఏఎల్ ఫోర్త్ ఫేజ్ వద్ద నీరు సరఫరా సమయంలో వాల్వ్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కాలనీలు, బస్తీలకు లోప్రెజర్‌తో సక్రమంగా సరఫరా జరగడంలేదని తెలిపారు. అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందిస్తే వృథాను అరికట్టవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే లీకేజీలకు సకాలంలో మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఇందిరమ్మ కాలనీలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

నిజాంపేట్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, నాయకులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ సుజాత, సీనియర్ నాయకులు సతీష్, శివారెడ్డి పాల్గొన్నారు.

పేట్‌బషీరాబాద్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం, శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, మాణిక్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు జీ.కృష్ణమోహన్, ప్రధాన సలహాదారుడు రమేష్ కుమార్, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం హనుమాన్ చారి, అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే.మనోహర్, మాణిక్యనగర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజులు పాల్గొన్నారు.


లెనిన్‌నగర్ కాలనీ వాసులతో సొంటిరెడ్డి పున్నారెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

గాజులరామారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. లెనిన్‌నగర్ వాసులు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయనకు కలిసి వినతి పత్రం సమర్పించారు. సంబంధిత అధికారులను సంప్రదించి, మీ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఆయన ఇచ్చారు.


బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమలతా సురేష్‌రెడ్డి

పార్కులను అభివృద్ధి చేస్తాం : కార్పొరేటర్

జీడిమెట్ల, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సూరారం కాలనీపార్కులో రూ.11 లక్షలతో చేపడుతున్న వాకింగ్ ట్రాక్, బోర్ అభివృద్ధి పనులను సుభాష్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సహకారంతో జీహెచ్ఎంసీ నిధులు మంజూరి చేయించి, డివిజన్‌లోని పార్కులను అభివృద్ధి చేస్తామని తెలిపారు.. కార్యక్రమంలో నాయకులు శివాజీ, యాదగిరి, పద్మావతి, వరలక్ష్మి పాల్గొన్నారు.


బస్సు పాస్‌లను అందజేస్తున్న కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి

దివ్యాంగులకు బస్సుపాస్‌ల అందజేత

దుండిగల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి 100 జయంతి సందర్భంగా బీజేపీ నాయకుడు, బౌరంపేట కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి సొంత నిధులతో బౌరంపేటలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుపాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల నుంచి దివ్యాంగులకు ఇతోధికంగా సేవలు అందిస్తున్నామని, ఆదివారం 50 మందికి బస్సుపాస్‌లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్తిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహాచారి, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు!

● రోడ్లపైనే వాహనాల పార్కింగ్ ● ఇబ్బంది పడుతున్న పాదచారులు


కుత్బుల్లాపూర్‌లో వాహనాలు రోడ్లపై నిలపడంతో ట్రాఫిక్ జామ్ దృశ్యం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలో ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు సాగిస్తుండటంతో వాహనదారులకు ప్రాణసంకటంగా మారుతోంది. ప్రధానంగా ఆదివారం చింతల్ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే రోడ్డు, చింతల్ బస్టాండ్ నుంచి హెచ్ఎంటీ ట్రాక్టర్ పరిశ్రమ వరకు గల ఫుట్‌పాత్‌లపై చేపలు, చిరు వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అలాగే కూరగాయలు, ఇతర సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చే వాహనదారులకు పార్కింగ్ లేకపోవడం ఇక్కడ పెద్ద సమస్యగా మారింది. దీంతో వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. ప్రధానంగా చేపలను కొనుగోలుకు వచ్చే వారి వాహనాలు వందల్లో ఉండటంతో రోడ్డుపైనే నిలుపుతున్నారు. చింతల్ నుంచి వేగంగా వచ్చేవారు అక్కడికి రాగానే సడెన్‌గా బ్రేకులు వేస్తూ ప్రమాదాలకు గురవుతున్నట్లు పలువురు తెలుపుతున్నారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ చౌరస్తా నుంచి హెచ్ఎంటీ వాచ్ కంపెనీ వరకు ఫుట్‌పాత్‌లపై స్వెట్టర్లు, రగ్గుల దుకాణాలు పదుల సంఖ్యలో వెలిశాయి. చేపలు, కూరగాయలు, ఇతర వ్యాపారాలను చేసుకునేందుకు షాపూర్‌నగర్‌లో రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ రోడ్లపక్కన, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలను చేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతోందని పలువురు తెలుపుతున్నారు.


చింతల్ ప్రధాన రహదారిలో చేపల కొనుగోలుకు వచ్చినవారి వాహనాలు

సిబ్బంది చేతివాటం..?

ఇదిలా ఉండగా ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేసేవారు సిబ్బందిని మచ్చిక చేసుకుని ఎంతోకొంత ముట్టచెబుతున్నట్లు తెలుస్తోంది. పలు విభాగాలకు చెందిన సిబ్బంది నెల నెలా అందిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

నెలనెలా మామూళ్లే కాకుండా ప్రతి ఆదివారం కిలోల చొప్పున చేపలు, ఇతర సరుకులను సిబ్బందికి నిర్వాహకులు ఇవ్వాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఇం త జరుగుతున్నా సంబంధిత అధికారులు మిన్నకుండిపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం..

ఈ విషయంపై గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డిని వివరణ కోరగా ఫుట్‌పాత్‌లను కేవలం పాదచారుల కోసమే నిర్మించామన్నారు. ఇక్కడ ఎలాంటి వ్యాపారాలు చేయకూడదు. సిబ్బంది చేతివాటం ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని, ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తామని స్పష్టం చేశారు.

ఓఆర్ఆర్ టోల్ లీజ్‌పై విచారణ జరిపించాలి

● కోట్ల రూపాయల గోల్‌మాల్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్ హస్తం ● బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

బర్కత్‌పుర, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన ఓఆర్ఆర్ టోల్‌లీజ్‌పై అక్రమాలపై పూర్తి విచారణ జరిపించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ లీజులో కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగాయని దీనిలో బీఆర్ఎస్ నేత కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్ల రూపాయలకు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థకు ఓఆర్ఆర్ టోల్ రోడ్డును 30 ఏళ్లకు లీజ్‌కు ఇచ్చారని ఆరోపించారు. ఈ లీజ్‌కు ఇచ్చినందుకు ఆ సంస్థ బీఆర్ఎస్ పార్టీకి 25 కోట్ల ఎలక్టోరల్ బాండ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చిందని, ఇది కాకుండా మాజీమంత్రి కేటీఆర్‌కు కొంత డబ్బు ముట్టిందని ఆరోపించారు. ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఔటర్ రింగ్ రోడ్డు బాధ్యతలు మాత్రమే అప్పగించి సర్వీస్‌రోడ్లు గ్రీనరీ బాధ్యతలు హెచ్ఎండీఏ నిర్వహించిందని, దీని వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. టోల్ లీజ్‌పై అప్పటి క్యాబినెట్ తీర్మానం లేదని, ఆర్థిక శాఖ అప్రువల్ లేదని కేటీఆర్‌తో పాటు అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును కూడా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వరంగల్, రంగారెడ్డి, కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్స్‌లో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 2023 జూలై 16న వరంగల్ కైటెక్స్‌లో రూ.15 కోట్ల ఎలక్టోరల్ బాండ్, 2023 సెప్టెంబర్ 14న రంగారెడ్డి కైటెక్స్ రెండవ యూనిట్ సమయంలో రూ.10 కోట్ల బాండ్ కొనుగోలు జరిగిందని, దీంతో బీఆర్ఎస్ పార్టీ లాభపడిందని విమర్శించారు. సొమ్ము ప్రజలది సోకు బీఆర్ఎస్ పార్టీదనే చందంగా మారిందని ధ్వజమెత్తారు.

వీటిపై ఏసీబీ, ఈడీతో విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ అక్రమాలపై వెంటనే స్పందించి పూర్తి విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అధ్యక్షుడు జి.సాయిబాబా, జేఏసీ నాయకులు వెంకటన్నగౌడ్, మహేందర్‌నాయుడు, దేవర శివ, గౌతమ్, శంకర్‌గౌడ్, పూల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతను వ్యాప్తి చేసిన వెంకట రామారెడ్డి

● ఘనంగా రెడ్డి హాస్టల్ మొదటి అలూమ్ని ● అనేక విద్యా సంస్థలకు ప్రాణం పోశారు: మంత్రి కోమటిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి

అఫ్జల్‌గంజ్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి తెలంగాణ అంతటా అక్షరాస్యతను వ్యాప్తి చేయాలనే సంకల్పంతో అనేక విద్యా సంస్థలకు ప్రాణం పోశారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఆబిడ్స్ రెడ్డి హాస్టల్ ఆవరణలో రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి హాస్టల్ మొదటి అలూమ్ని మీట్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెంకట రామారెడ్డి 22 విద్యా సంస్థలను స్థాపించి, తన చివరి రోజుల వరకు వాటికి అధ్యక్షుడిగా పనిచేశారని మంత్రి వెల్లడించారు. దూరదృష్టి, అంకితభావం కలిగిన సంఘ సంస్కర్త, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి అని, వారు మహిళల అభ్యున్నతి కోసం అనేక చర్యలు తీసుకున్నారన్నారు. ప్రముఖులను తయారు చేసిన ఘనత రెడ్డి హాస్టల్‌కు ఉందన్నారు.

రెడ్డి హాస్టల్‌లో ఉన్న ఎందరో విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా, వ్యాపారులుగా, రాజకీయ నాయకులుగా ఉన్నారని పేర్కొన్నారు. ఇదంతా కేవలం ఒక్క వ్యక్తివల్లే సాధ్యమయిందని ఆయనే మన రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి అన్నారు.

వనపర్తి జిల్లాలోని రాయన్నిపేట అనే గ్రామంలో జన్మించి కష్టపడి కోత్వాల్ స్థాయికి ఎదిగారన్నారు. రెడ్డి అంటే మానవత్వం, సమాజ సేవ, కష్టానికి ప్రతిరూపమని ఒక ఊరు బాగుందంటే. అక్కడ భూమిని నమ్ముకున్న రెడ్డి ఉంటాడని మంత్రి తెలిపారు.

భవనంపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్ డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది.

ఇన్‌స్పెక్టర్ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా గుర్రాల మండలం కొత్త పోచారం గ్రామానికి చెందిన పఠాన్ బియ్యాబాని (45) ఈ నెల28న దూలపల్లి లోని శ్వేత అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న అక్క ఇంటికి వైద్యం కోసం తల్లితో వచ్చాడు. ఆరోగ్య సమస్యలతో మానసిక పరిస్థితి బాగాలేని పటాన్ బియ్యాబాని ఆదివారం తెల్లవారుజామున ఎవరి లేని సమయంలో అపార్ట్‌మెంట్ పైకి ఎక్కి ఐదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌నకు రాకపోకలపై ఆంక్షలు

ఖేల్‌కాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌నకు రాకపోకలపై యాజమాన్యం ఆంక్షలు విధించింది.సోమవారం నుంచి 3 రోజుల పాటు ఆకాంక్షలు విధిస్తున్నట్టు ఎస్టేట్ ఏజీఎం సురస్ ప్రసాద్ తెలిపారు. ఈనెల 30 నుంచి 1వ తేదీ వరకు ప్రతీ రోజూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు కాలనీలోకి ప్రవేశించే అన్ని గేట్లను మూసివేస్తున్నట్టు తెలిపారు.

కేవలం చెక్‌పోస్ట్ గేటు మాత్రమే తెరిచి ఉంటుందన్నారు. హెచ్ఐజీ కాలనీ, ఎంఐజీకాలనీ, ఎల్ఐజీ కాలనీ, శ్రీనివాస్ సినిమాహాల్ వద్ద ఉన్న ప్రధాన గేట్ల నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేసించే ప్రధాన రహదారులు 3 రోజుల పాటు రాత్రివేళల్లో మూసి వేస్తారని తెలిపారు. కాలనీలో శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కాలనీలో శబ్దాలు చేస్తూ, గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

'ప్రజావాణి'లో సమస్యలను పరిష్కరించుకోవాలి

●డీసీ నర్సింహ


ఉప కమిషనర్ నర్సింహ

కుత్బుల్లాపూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు. కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


పబ్ నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ విజయ్‌వర్ధన్

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల్లో పబ్బులు, బార్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మలీబ్, ట్రెండి, ఆర్ట్ కేఫ్, హెచ్ఆర్ క్లబ్‌లపై మేడ్చల్ ఎస్ఓటీ, పేట్ బషీరాబాద్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమయపాలన పాటించాలని, లేకపోతే కేసులు నమోదు చేయడంతోపాటు, నిర్వాహకులను అరెస్ట్ చేస్తామన్నారు. నిబంధనలపై పబ్బుల నిర్వాహకులకు అవగాహన కల్పించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


కార్మిక నాయకులతో చర్చిస్తున్న కార్మిక నాయకులు చింతల నాగరాజు

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని కార్మిక నాయకులు చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కార్మిక యూనియన్ల ప్రధాన కార్యదర్శులు ఆదివారం యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణాలకు భద్రత కరువైందని, కంపెనీ యాజమాన్యం నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాల బారినపడుతున్నారని అన్నారు. కార్మికులు శ్రమదోపిడీకి గురైతే సహించేదిలేదని, వారి పక్షాన పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతున్న మదన్‌గౌడ్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

షాపూర్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన 2004, 2005 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముద్దాపురం మదన్‌గౌడ్, పూర్వ హెచ్ఎం లలిత కుమారిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువులు చదివి, ఉన్నత పదవుల్లో ఎంతోమంది ఉన్నారన్నారు. పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని, 2004, 2005లో చదువుకున్న విద్యార్థులు వారి జ్ఞాపకాలను మరచిపోకుండా వాటిని గుర్తుచేసుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, లక్ష్మీకుమారి, సునీత, కరుణాకర్, త్రిమూర్తి, అరుణ, సుబ్బలక్ష్మీ, రెహ్మాన్, విజయలక్ష్మీ, సిబ్బంది సుభాష్, దేవదత్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ సబ్-స్టేషన్‌లో నిర్వహణ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ ఉండదని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిజాంపేట్ ఫీడర్, శ్రీనివాస్‌నగర్ ఫీడర్, జర్నలిస్టుకాలనీ, భవ్యాస్ ఫీడర్, బండారి లే-అవుట్ ఫీడర్, నిజాంపేట్ సబ్- స్టేషన్ నుంచి రాజ దాని ఫీడర్ల ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గంజాయి విక్రేతకు రిమాండ్


నిందితుడు ఫిరోజ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్ నుంచి గంజాయిని తీసుకువచ్చి నగర శివారు పారిశ్రామికవాడలో విక్రయిస్తున్న వ్యక్తిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎండీ ఫిరోజ్(42) కొంపల్లి మున్సిపాలిటీలోని దూలపల్లి పారిశ్రామికవాడ స్టీల్ సిటీ కమాన్ సమీపంలో కార్మికులకు గంజాయిని చిన్న ప్యాకెట్ల రూపంలో రూ. 2 వందల నుంచి 3 వందలకు విక్రయిస్తున్నాడు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొన్నారు. అతడి నుంచి ఒక కేజీ 955 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాములు పై మతోన్మాదుల దాడికి నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ.దేవదానంలు మాట్లాడుతూ తుక్కుగూడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు స్కూలులో ఉన్నప్పుడు తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్పమాలలో ఉన్న విద్యార్థికి ఆయన కాలు అనుకోకుండా తగిలింది. ఈ విషయమై మతోన్మాదులు ఆయనపై భౌతికదాడికి చేశారు. అంతేకాకుండా మాలలో ఉన్న విద్యార్థి కాళ్ళను ఉపాధ్యాయుడితో మొక్కించడం చూస్తే సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. మతం ముసుగులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకానీ లక్ష్మణ్, కే.శ్రీను, డి.కరుణాకర్, బి.నర్సింహులు, కే.బీరయ్య, గోపాల్, మధు, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.


నిరసనలో సీఐటీయూ నాయకులు

అందరికీ అందుబాటులో వైద్యం : రాజనర్సింహ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల్లో హెల్త్‌కేర్ కోర్సులు అభ్యసించిన వారి సేవలు వినియోగించుకునే విధానంపై వినతిపత్రం అందజేశారు. ఆరోగ్య సేవలపై ఆసక్తి ఉండి, అనుభవం ఉన్న వారినే నియమిస్తే సత్ఫలితాలు వస్తాయని మంత్రికి విన్నవించారు.

అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలనేదే ప్రభుత్వం ఉద్దేశమని సభ్యులతో అన్నారు. క్లినికల్, నాన్ క్లినికల్ డ్యూటీల గురించి ఇప్పటికే ఓ కమిటీ వేశామని, త్వరలోనే వైద్యులు, రోగుల మధ్య సేవలను అడ్మినిస్ట్రేషన్ విభాగం ద్వారా సరళీకృతం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ సభ్యులు టీఎక్స్ హాస్పిటల్ సీవోవో శ్రీకాంత్, కోశాధికారి ప్రేమ్, ఉమెన్స్ సెక్రటరీ హరీష, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, హెచ్‌సీయూ హెల్త్‌కేర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ ఆచార్య ఎస్ఎంహెచ్ డైరెక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.


మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు